ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తా

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మణికొండ, జనవరి 2: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపాలిటీ 15వ వార్డులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి పలు సలహాలు, సూచనలు అందజేశారు. లబ్ధిదారుల నుంచి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్వయంగా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులంతా తమ దరఖాస్తులను సంబంధిత వార్డుల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు తీసుకువచ్చి దరఖాస్తులను సమర్పించాలన్నారు. రేషన్ కార్డులులేని వారు సైతం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని

మణికొండ 15వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

అర్హులందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ బుదోళ్లు కావ్యశ్రీరాములు, వసంత్‌చౌహాన్, పద్మారావు, నవీన్‌కుమార్, శైలజ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్దోళ్లు శ్రీరాములు, హనుమాన్‌నగర్‌కాలనీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపాలిటీ డీఈ,ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తాం

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. మణికొండ పంచవటి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మల్లేశ్, మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డిలతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచవటి కాలనీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, కార్యదర్శి సాగర్, రాధామనోహర్, రామసుబ్బారెడ్డి, శ్రీపతిరెడ్డి, జనార్ధన్, శివయ్య, శివ తదితరులున్నారు.

ఎమ్మెల్యే ఆదేశానుసారం దరఖాస్తులు అందజేత

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 2:రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆదేశానుసారం అధికారుల కొరతను గ్రహించిన బీఆర్ఎస్ నాయకులు వారికి పత్రాలు అందజేయడంతో పాటు దరఖాస్తులు పూర్తి చేయించడం తప్పలేదు.శాస్త్రీపురం, సులేమాన్‌నగర్ డివిజన్‌లలో బీఆర్ఎస్ నాయకులు శాస్త్రీ పురం డివిజన్ నాయకులు ఎండీ. ముఖ్రమ్‌ఖాన్, సులేమాన్‌నగర్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ స్థానికులతో కలిసి రాజేంద్రనగర్ ఆర్డీఓ మల్లయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి కిస్మత్‌పూర్‌లో డబుల్‌బెడ్ రూమ్‌లను కేటాయించారని, వారికి వెంటనే పట్టాలను మంజూరు చేయాలన్నారు. ధోబీఘాట్ గురించి స్థలం కేటాయించాలని కోరారు. మల్లన్న దేవాలయానికి 18 ఎకరాల స్థలం ఉందని, ప్రస్తుతం ఆ స్థలం టీఎస్‌పీఆర్ఎల్ సంస్థ ఆధీనంలో ఉండటంతో ఆ దేవాలయానికి తమను రానివ్వడం లేదని, వెంటనే చర్యలు తీసుకుని దేవాలయానికి దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దుల్లా, నాయకులు గోకరి సురేశ్‌గౌడ్, ఎక్కల్‌దేవ్ మల్లేశ్ యాదవ్, సంగారెడ్డి, వినోద్‌యాదవ్ పాల్గొన్నారు. *– బండ్లగూడ, జనవరి 2*

రూ.లక్ష గెలుచుకున్న ఎంజీఐటీ విద్యార్థులు

విద్యార్థులు క్రమ శిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ది గ్రేట్ హైదరాబాద్ బిజినెస్ చాలెంజ్‌లో ఎడ్‌వెంచర్ ఇంక్యుబేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టార్టప్ నిర్వాహకుల పోటీల్లో ఎంజీఐటీ విద్యార్థులు లక్ష రూపాయల బహుమంతి పొందారన్నారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులు అభినందించారు. ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్, తెలంగాణ రాష్ట్ర మాజీ ఏడీజీపీ వి.సి.సజ్జనార్, టీహబ్ సీఈవో ఎం.శ్రీనివాస్‌రావు ఈ బహుమతులు అందించి విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందిజేశారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్, మెంటార్ బాలరాజ్ తదితరులున్నారు. *–మణికొండ, జనవరి 2*

ప్రభుత్వ పథకాలకు కొనసాగుతున్న దరఖాస్తు స్వీకరణ

సైదాబాద్, జనవరి 2 : మలక్‌పేట, యాకుత్‌పురా నియోజకవర్గాల పరిధిలో మంగళవారం ప్రజాపాలన 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. రెండు రోజుల సెలవులు ఉండటంతో దరఖాస్తుల స్వీకరణ నిలిచిపోయింది. దీంతో 4వ రోజు ఉదయం నుంచే ప్రజలు కౌంటర్ల వద్దకు వచ్చి తమ దరఖాస్తులను జీహెచ్‌ఎంసీ సిబ్బందికి అందజేశారు. ప్రజా పాలనలో భాగంగా అభ హస్తం ఐదు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలనికి ప్రజలు భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫార్మ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ముజమిల్ అహ్మద్ నిరుపేద ప్రజలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సజ్జత్ పాటిల్, గౌస్, జబీన్, మసూద్, సోయల్, జుబేర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

– బండ్లగూడ, జనవరి 2

పరుల క్షేమాన్ని కోరి ప్రార్థనలు చేయడమే క్రైస్తవం

భక్తులకు భోజనాలు వడ్డిస్తున్న చర్చ్ కమిటీ సభ్యులు

మలక్‌పేట, జనవరి 2 : పరుల క్షేమాన్ని కోరి ప్రార్థనలు చేయడమే క్రైస్తవమని, పరుల పాపాలను కడిగివేసేందుకు ఏసుప్రభు కలువరి శిలువపై తన రక్తాన్ని చిందించారని, పాస్టర్ రెవరెండ్ బోడ సాలమన్ అన్నారు. మంగళవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ ఫీస్ట్(విందు)ను పురస్కరించుకొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సాలమన్ మాట్లాడుతూ.. మానవత్వం, శాంతికి చిహ్నం క్రైస్తవమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని, మానవత్వాన్ని మించిన పుణ్యకార్యం సృష్టిలో మరోటిలేదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ అధ్యక్షుడు వీఎస్.ఇజ్రాయేల్, ఉపాధ్యక్షుడు, కె.బాబూరావు, కార్యదర్శులు టి.నవీన్, జోసెఫ్ సంగీతరావు, ఎం.ఇజ్రాయేల్, కె.శిరీశ్ ప్రసాద్, యూత్ డైరెక్టర్ సీహెచ్.క్రాంతి, కరుణా ఇందర్‌జీ, ఎస్‌డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

మాదన్నపేట, జనవరి 2: కారులో గంజాయి తరలిస్తున్న ముఠాను కంచన్‌బాగ్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అదనపు డీసీపీ మనోహర్ వివరాలు వెల్లడించారు.1వ తేదీన రాత్రి బెలినో కారులో గంజాయి తరలిస్తునట్లు సమాచారం రావడంతో కంచన్‌బాగ్ పోలీసులు, సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి ఫిసల్‌బండ వద్ద కారును ఆపి తనిఖీ చేశారు. గంజాయితోపాటు కారులో ఉన్న నలుగురు షేక్ అబ్దుల్, మహ్మద్ సమీ, ఆమేర్, పాతీమాను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.3లక్షల విలువ చేసే 31.34 కిలోల గంజాయి, కారు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని, మంగళవారం రిమాండ్‌కు తరలించామని చెప్పారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ నర్సింహా రావు, ఏసీపీ మనోజ్‌కుమార్, సీఐ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశానుసారం పనిచేద్దాం

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 2 : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మారిన పరిస్థితులకు అనుగుణంగా పని చేస్తూ, సంస్థ అభివృద్ధికి, రైతు చైతన్యానికి నిరంతరం కృషి చేద్దామని రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా.వెంకటరమణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు నిరంతం మనందరి కృషి వల్ల అనేక లాభాలు, మార్పు తెచ్చి పెట్టామని, అదే విధంగా ఇక నుంచి కూడా ఐక్యతతో పని చేసి మరిన్ని ఫలితాలు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యసాయ శాస్త్రవేత్తలు, టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్షింతలను ప్రతి ఇంటికి అందిస్తున్నాం

మణికొండలో శ్రీరాములవారి అక్షింతల పంపిణీలో పాల్గొన్న మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు

మణికొండ, జనవరి 2 : అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను ప్రజలందరికి అందించేందుకు ఇంటింటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం అనంతరం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయ మందిరంలో కొలువుదీరిన శ్రీ రాముల వారి అక్షింతలు చేరవేసేందుకు మణికొండ మున్సిపాలిటీలోని 19వ వార్డులోని కేపీఆర్ కాలనీ, మణికొండ గార్డెన్స్‌లో శ్రీరాముల వారి భక్తులు ఇంటింటికి తిరిగి రాముల వారి అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీరాముల వారి అక్షింతలను అందించడం అభినందనీయమన్నారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీబలరాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగే సమయంలో ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే రోజు రాత్రి తమ ఇంటి ముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కావ్యశ్రీరాములు, శైలజ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్దోళ్లు శ్రీరాములు, కోఆప్షన్ సభ్యులు సిద్ధప్ప, మాజీ వార్డు సభ్యురాలు కె.సి.ప్రియరాజిరెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో...

వినయ్‌నగర్‌కాలనీలో శోభాయాత్రలో పాల్గొన్న యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి ఎన్.వీరేందర్‌బాబు యాదవ్ తదితరులు

సైదాబాద్ : ఐఎస్ సదన్ డివిజన్‌లోని పలు కాలనీల్లో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.వీరేందర్‌బాబు యాదవ్, ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో..

మైలార్‌దేవ్‌పల్లి : రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి అయోధ్య మందిరం నుంచి బలరాముని అక్షింతలు పంపిణీ చేశారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి, తోకల కరుణాకర్‌రెడ్డి, నవారు మురళీధర్‌రెడ్డి, బొమ్మరాజు నర్సింహ, నాగరాజ్ పంతులు, మహేందర్‌రెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.

బండ్లగూడలో...

బండ్లగూడ : అక్షింతలను కిస్మత్‌పూర్ గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, విఠల్, యాదగిరిగౌడ్, వెంకటేశ్, నర్సింగ్‌రావు, దామోదర్‌రెడ్డి, మల్లేశ్ యాదవ్, సురేందర్, పవన్‌సాయి, సందిప్‌యాదవ్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

అపరిష్కృత విద్యుత్ సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్‌రెడ్డికి మంగళవారం సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ వినతి పత్రాన్ని అందజేశారు. ఆస్మాన్‌ఘడ్‌లో డీఈ కార్యాలయంలో ఆయన్ని కలిసి డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ హనుమంత రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, దిలీప్, సుభాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. *– సైదాబాద్, జనవరి 2*